This question paper contains 7 printed pages]

*Your Roll No........................*

237

**B.A. (Programme)/I Sem.** **B**

TELUGU LANGUAGE (B)—Paper IA

*Time* : 3 *Hours* *Maximum Marks* : 75

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. తెలుగులో లింగములు ఏర్పడే విధానాన్ని, వివరించండి. 10

లేదా

ప్రకృతులను సోదాహరణంగా నిరూపించండి.

2. విశేష్యములను గూర్చి విశదీకరించండి. 10

లేదా

సమాపకక్రియను గూర్చి వ్రాయండి.

3. వాక్యమును గూర్చి వివరించండి. 10

లేదా

తెలుగులో అవ్యయములను గూర్చి వ్రాయండి.

4. ఈ పదాలలో ఐదింటిని గూర్చి వ్రాయండి:

(i) బహువచనము

(ii) అమహద్వాచకము

(iii) యోగ్యత

(iv) అకర్మక క్రియ

(v) తద్ధర్మము

(vi) ఉద్దేశ్యము

(vii) తద్ధితము

(viii) పంచమీ విభక్తి

(ix) మధ్యమ పురుషము

(x) దేశ్యము 5×3=15

5. ఈ క్రింది విషయాన్ని, చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

"ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధిచెందు నప్పుడెల్ల దుష్టశిక్షణకు శిష్టరక్షణకు నేను అవతరించు చుందును" అని భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ వాగ్దానం చేశాడు.

హిందూమతం అద్వైతమని, విశిష్టాద్వైతమని, ద్వైతమని మూడు ముక్కలుగా చీలి ఒకరితో ఒకరు వాదులాడుకొంటూ అనైక్యతను ప్రదర్శిస్తున్న తరుణంలో భగవాన్ రామకృష్ణ పరమహంస జన్మించారు. భిన్నత్వంలో ఏకత్వం మన సనాతనధర్మమని ప్రచారం చేసి దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడారు. పరమాత్మను గురించి పుస్తకాలు చదివినంతమాత్రాన ఉపయోగం లేదని భావించి, ప్రత్యక్షంగా చూచి తరించాలనే ఆకాంక్షతో నిర్విరామంగా కాళీమాతను ఆరాధించి, ఆమె అనుగ్రహాన్ని, పొందారు. శ్రీ రామకృష్ణులు భక్తిమార్గానికి ప్రాముఖ్యం

ఇచ్చేవారు. భక్తుడు తన ఇష్టదైవాన్ని, నిష్కామబుద్ధితో సేవిస్తే భగవంతుని సాక్షాత్కారం పొందవచ్చునని నిరూపించారు. తన మతం మాత్రమే గొప్పదని, ఇతరుల మతాలు అల్పమైనవని భావింపరాదని వీరు చెప్పేవారు. సకల చరాచరసృష్టిని సృష్టించింది ఒక్క భగవంతుడేనని, కనుక ఈ సృష్టిలో జీవించే ప్రతివ్యక్తిని గౌరవించటం విజ్ఞత గల మానవుని ధర్మమని ప్రబోధించారు. భగవంతుడు లేడని వాదించే నాస్తికుల కన్నా, భగవంతుడున్నాడని ప్రచారం చేసే ఆస్తికులు - ఏ మతానికి చెందినవారైనా సరే, గౌరవించడం మానవ ధర్మమని శ్రీ రామకృష్ణులు ప్రచారం చేశారు. మతములకు గాని, మతముల అంతశ్శాఖలకు గాని

ప్రాధాన్యం ఇవ్వకూడదని, ఆధ్యాత్మిక శక్తిని వృద్ధిచేసుకోవటం ఒక్కటే భక్తుని లక్ష్యమని మరీ మరీ శిష్యులను హెచ్చరించేవారు.

పతనమైపోతున్న హైందవజాతిని మేలుకొలిపి ఆత్మవిశ్వాసాన్ని కలుగజేసిన ధీశాలి, మహామేధావి అయిన వివేకానంద స్వామిని తయారుచేసిన ఘనత రామకృష్ణ పరమహంసకే దక్కింది. అదే ఆ మహనీయుని గొప్పదనం. నాస్తికవాదాన్ని, హేతు బద్ధంగా ఖండించి, ఆస్తిక భావాలతో సమాజాన్ని చైతన్యవంతం చేసిన ఆ అవతారపురుషుని స్మరణోత్సవంగా ప్రపంచ మంతటా రామకృష్ణ మఠాలు వెలిశాయి.

ప్రశ్నలు:-

(1) భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటి?

(2) శ్రీ రామకృష్ణుల యొక్క ఆకాంక్షను వివరించండి.

(3) రామకృష్ణులు నిరూపించిన భక్తిమార్గాన్ని గూర్చి వ్రాయండి.

(4) రామకృష్ణ మఠాలు ఏ ఉద్దేశంతో నెలకొన్నాయి?

(5) రామకృష్ణుల యొక్క సందేశాన్ని వివరించండి. 5×2=10

6. అర్హత గల అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వలేదని వాణిజ్యసంస్థ ఎం.డి. గారికి లేఖను వ్రాయండి. 10

లేదా

వారపత్రికలో అచ్చైన కథ బాగున్నదని మెచ్చుకొంటూ రచయితకు ఒక లేఖను వ్రాయండి.

7. ఈ క్రిందివాటిలో రెండింటికి పర్యాయపదాలు వ్రాయండి: 2×3=6

(1) బ్రహ్మ

(2) స్త్రీ

(3) నది

(4) స్వర్గము

8. రెండింటికి వ్యతిరేకపదాలను వ్రాయండి: 4

(1) సదాచారము

(2) అనంతము

(3) శాంతి

(4) లోపల